మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

NAMASTE TELANGANA

www.ntnews.com /ntdailyonline

శనివారం SATURDAY 31.8.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 67 ‖ వెల (Price) రూ.6.50

శనివారం, సూర్యోదయం: 6-02, సూర్యాస్తమయం: 6-31. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు శ్రావణ మాసం కృష్ణ పక్షం తిథి: త్రయోదశి రాత్రి 3-41 వరకు. నక్షత్రం: పుష్యమి రాత్రి 5-56 వరకు. వర్జ్యం: లేదు. రాహుకాలం: ఉదయం 9-09 నుంచి ఉదయం 10-42 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-03 నుంచి ఉదయం 7-42 వరకు. అమృతకాలం: పగలు 12-47 నుంచి పగలు 2-30 వరకు. శని త్రయోదశి.

• రైతు చెవిలో మాఫీ పువ్వు



కుటుంబం సాకుగా రుణమాఫీ చేయకపోవడాన్ని నిరసిస్తూ జగిత్యాల జిల్లా వెల్లుల్లలో చెవిలో పూలతో కుటుంబ ధ్రువీకరణ పత్రాన్ని అధికారులకు అందజేస్తున్న రైతు మారు మురళీధర్‌రెడ్డి

## ఒక్కరోజే ఎన్ని సమస్యలో...

• దవాఖానలో పశువులు



రాష్ట్రమంతా డెంగ్యూ ప్రబలి ప్రైవేటు దవాఖానల్లో బెడ్లు కూడా దొరకని పరిస్థితి ఉండగా.. భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ సర్కారు దవాఖానలో ఇట్ల పశువులు తిరుగుతున్నయ్



• పోరుబాటలో రైతన్న పాదయాత్ర

రుణమాఫీ పేరుతో తమకు జరిగిన అన్యాయంపై ఆదిలాబాద్ రైతులు పోరుబాట పట్టారు. తాంసి మండలం కప్పర్ల నుంచి పాదయాత్ర చేపట్టిన రైతులు మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు.

• గృహజ్యోతికి బిల్లుల మోత



అన్ని అర్హతలున్నా, గృహజ్యోతికి దరఖాస్తు చేసుకున్నా ఆరునెలలుగా కరెంటు బిల్లులు వస్తూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు జగిత్యాల పట్టణానికి చెందిన బీడీ కార్మికురాలు ఎనగంటి మౌనిక. ఇప్పుడు ఆరు నెలల కరెంట్ బిల్లులు ఒక్కసారే కట్టాలంటూ ఒత్తిడి చేస్తున్నారని వాపోయారు.

• ఎరువుల కోసం బారులు



యూరియా కోసం అన్నదాతలు అగచాట్లు పడుతున్నారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద 40 గ్రామాలకు చెందిన రైతులు శుక్రవారం యూరియా కూపన్ల కోసం ఇలా బారులు తీరారు. రోజంతా క్యూలో నిలబడితే ఆధార్ కార్డుకు 5 యూరియా బస్తాలే ఇస్తున్నారని వారు వాపోయారు.

• పేదల బస్తీపైకి రేవంత్ బుల్డోజర్

ఓవైపు అధికారపార్టీ నేతలకు నోటీసులతో సరిపెడ్తున్న హైడ్రా పేదల ఇండ్లపైకి మాత్రం బుల్డోజర్లను తోలుతున్నది. శుక్రవారం హైదరాబాద్‌లోని రాంనగర్ మణెమ్మ బస్తీపైకి బుల్డోజర్లు విరుచుకు పడ్డాయి. ఆక్రమణల సాకు చూపి నివాసాలను కూల్చివేశాయి.





• వానకాలం వరి కూడా ఎండిపాయె!

సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలంలో కరువు ఛాయలు నెలకొన్నాయి. ఎస్సారెస్పీ కాలువల ద్వారా ప్రభుత్వం చెరువులు నింపకపోవడంతో ఎండిన వరి పైరును చూపుతున్న మర్రికుంట తండా రైతు బానోతు యాకూబ్.



• వసతిగృహంలో పురుగుల అన్నం

రంగారెడ్డి జిల్లా పాలమాకుల కస్తూర్బా గాంధీ హాస్టల్ విద్యార్థులు శుక్రవారం రోడ్డెక్కారు. 'పురుగుల అన్నం పెడుతున్నరు. అడిగితే కొడుతున్నరు' అని విద్యార్థులు వాపోయారు.

## హామీలు ఘనం.. అమలు మోసం - ప్రజలు ఆగం.. తెలంగాణ ఆగమాగం

# కాంగ్రెస్‌పై కేసీఆర్ కదన భేరి!

## 9 నెలల్లోనే రాష్ట్రం పరిస్థితి ఉల్టాపల్టా

- పోరాడి సాధించిన తెలంగాణ ఈనగాచి నక్కలపాలా? పదేండ్ల కృషి గంగపాలా?
- సిరుల పంటల రాష్ట్రంలో రైతుకంట కన్నీరా? దళితుల నోటికాడి కూడు లాగేస్తారా?
- బషీర్‌బాగ్ కాల్పులు మరిచి, మళ్లీ ప్రపంచబ్యాంకు ముందు సర్కారు మోకరింపా?
- ఇక మీరు రంగంలోకి దూకక తప్పదు.. గ్యారెంటీలపై ప్రభుత్వం మెడలు వంచాలి
- కేసీఆర్‌కు బీఆర్ఎస్ సీనియర్ల వినతి.. సూత్రప్రాయంగా అంగీకరించిన అధినేత
- సెప్టెంబర్ 10 తర్వాత సమాలోచన.. తెలంగాణ ఉద్యమ తరహాలో కార్యాచరణ



హైదరాబాద్, ఆగస్టు 30 (నమస్తే తెలంగాణ): తెలంగాణకు, తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసంపై బీఆర్ఎస్ త్వరలోనే యుద్ధ భేరి మోగించనున్నదా? తెలంగాణ ఉద్యమం తరహాలో పెను కార్యాచరణను తీసుకోనున్నదా? మోసపోయి గోసపడుతున్న తెలంగాణ ప్రజల కోసం వినూత్న పోరాట రూపాలను తీర్చిదిద్ది, కేసీఆర్ స్వయంగా ముందుండి పాల్గొననున్నారా? పార్టీలో ఇప్పుడు ఈ చర్చే జరుగుతున్నది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి ఇచ్చిన సమయం ఇక చాలని, ఇంకా చూస్తూ కూర్చుంటే తెలంగాణ కుప్పకూలే ప్రమాదం ఉన్నదని బీఆర్ఎస్ సీనియర్లు ఇప్పటికే కేసీఆర్ దృష్టికి తీసుకువచ్చారు. 'మీరు తెచ్చిన తెలంగాణ ఆగమైపోకుండా ఉండేందుకు మీరే స్వయంగా రంగంలోకి దిగాల్సిన తరుణం ఆసన్నమైంది. కాంగ్రెస్ మెడలు వంచి హామీలు అమలు చేయించాల్సిన, ప్రజలకు ఊరట కలిగించాల్సిన సమయం వచ్చింది. ఇంకా మనం మౌనం వహించడాన్ని ప్రజలు ఆమోదించడం లేదు'' అని సీనియర్లు కేసీఆర్‌కు విన్నవించినట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఒకప్పుడు కేసీఆర్‌తో కొంత విభేదించిన పలువురు మేధావులు కూడా బహిరంగంగానే, కేసీఆర్ ఉన్నప్పుడే బాగుండె, ఆయన రంగంలోకి దిగితే తప్ప కాంగ్రెస్ సర్కారు కదిలేలా › 2వ పేజీలో

# ఇదేం సర్కార్ ఇదేం పాలన!

## కేసీఆర్ మళ్లీ వస్తే మంచిగుండు!

### కాంగ్రెస్ ప్రజా ప్రతినిధుల మనసులో మాట

### పరిపాలనలో ప్రభుత్వం విఫలమైందని ఆవేదన

హైదరాబాద్, ఆగస్టు 30 (నమస్తే తెలంగాణ): మెదక్‌లో పనిచేస్తున్న ఒక ఐపీఎస్ అధికారిని ప్రభుత్వం హైదరాబాద్‌కు బదిలీ చేసింది. ఆయన భార్య టీచర్. దీంతో ఆమెను కూడా హైదరాబాద్‌కు బదిలీ చేయాలని కోరుతూ ప్రిన్సిపల్ సెక్రటరీ నుంచి ముఖ్యమంత్రి కార్యాలయం వరకు చెప్పులు అరిగేలా తిరిగారు. ఆలిండియా ఆఫీసర్స్ రూల్స్ ప్రకారం ఇలా చేయడానికి అవకాశం ఉన్నది. అయినప్పటికీ నెలలు గడుస్తున్నా పని కావడం లేదు. ఒక ఐపీఎస్ అధికారికే ఈ పరిస్థితి ఎదురైతే ఇక సామాన్యుడి పరిస్థితి ఏంటన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఈ విషయంలో సొంత పార్టీ నేతలే ప్రభుత్వంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. 'మళ్లా కేసీఆర్ పాలనొస్తే మంచిగుండు'.. అని నిట్టూరుస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, ప్రభుత్వాన్ని అతి దగ్గర్నుంచి › 2వ పేజీలో

## కేసీఆర్ డబ్బును ప్రేమించడు

- డబ్బు కోసం రాజకీయం చేయడు.. కేసీఆర్ చాలామందికి అర్థంకాడు
- ఆయన తత్వాన్ని నేను గ్రహించా.. పార్టీ పెట్టినప్పుడు కూడా పైసా లేదు
- సిద్ధాంతాన్ని నమ్మి పనిచేస్తాడు.. 'నమస్తే తెలంగాణ'తో గాదె ఇన్నయ్య › 2

ఎస్సీ, ఎస్టీల దగ్గర ఇట్లనే

## వాసనొస్తది!

ఉపాధ్యాయులు మమ్మల్ని ఎగతాళి చేస్తున్నరు › 3

పాలమాకుల కస్తూర్బాగాంధీ విద్యార్థుల ఆందోళన

## యాదగిరిగుట్టకు టెంపుల్ బోర్డు

టూరిజం అభివృద్ధి కోసం › 10

కొత్త పాలసీకి సీఎం ఆదేశం


గర్ల్స్ హాస్టల్ వాష్‌రూమ్‌లో

## సీక్రెట్ కెమెరా!

300 ఫొటోలు, వీడియోలు లీక్

ఏపీలోని గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కాలేజీలో ఘటన › 9

బీటెక్ ఫైనలియర్ విద్యార్థి అరెస్ట్






ఆదర్శనగర్ నిర్వాసితుడికి భోజనం అందజేస్తున్న శ్రీనివాస్‌గౌడ్

# పెద్దోళ్లను వదిలి పేదలపై పడ్తరా?

### సామాన్లు తీసుకునే సమయం ఇవ్వలే.. అర్ధరాత్రి కాలనీ కూల్చేస్తరా?

### మానవత్వం లేని కాంగ్రెస్ సర్కార్: మాజీమంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్

హైదరాబాద్, ఆగస్టు 30 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ ప్రభుత్వం మానవత్వం మరిచి వ్యవహరిస్తున్నదని, అంధులని కూడా చూడకుండా, ముందస్తు సమాచారం ఇవ్వకుండా మహబూబ్‌నగర్‌లో వారి ఇండ్లను కూల్చివేసిందని మాజీమంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ ప్రభుత్వం పేదల విషయంలో ఒకలా, పెద్దల విషయంలో మరోలా వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. తెలంగాణ సమాజం తలదించుకునేలా ప్రవర్తిస్తున్నదని › 10వ పేజీలో

## స్పోర్ట్స్ వెంచర్ కూల్చివేత బాధ కలిగించింది

కేంద్ర మాజీ మంత్రి పల్లంరాజు ఆవేదన › 10

### హైడ్రా.. ఇటు చూడు

# చెరువులో కాంగ్రెస్ నేత వెంచర్





శ్రీశైలం హైవే పక్కనున్న సూరం చెరువును ఆక్రమించి నిర్మిస్తున్న కేఎల్ఆర్ వెంచర్. ఆక్రమణలతో చెరువు నుంచి కాలనీల్లోకి ప్రవహిస్తున్న వరదనీరు

- శ్రీశైలం హైవే పక్కన సూరం చెరువు సగం మాయం
- చెరువును ఆక్రమించి వెలిసిన 'వర్టెక్స్-కేఎల్ఆర్ గిగా'
- మొత్తం 60.32 ఎకరాల్లో ఉండాల్సిన చెరువు.. కబ్జాలతో క్రమంగా కుంచించుకుపోయిన పరిధి
- వరద మార్గంలోనూ డ్రెయిన్ బాక్సులతో నిర్మాణం
- నేటికీ ఎఫ్‌టీఎల్ నిర్ధారించి, ఐడీ ఇవ్వని ఇరిగేషన్ శాఖ
- మొగ్గ దశలోనే ఆక్రమణలను అధికారులు అరికడ్తరా?

మహేశ్వరం, ఆగస్టు 30 : అదెక్కడో మారుమూలన ఉన్న చెరువు కాదు.. సిటీకి దగ్గరలోనే శ్రీశైలం హైవేను ఆనుకొని ఉన్న 60ఎకరాల చెరువు. అదికాస్తా ఇప్పుడు సగానికి పైగా కుచించుకుపోయింది. దానికి వచ్చే వరద మార్గంలోనూ కాంక్రీట్ జంగల్ వెలసింది. అయినా ఇటువైపు నీటిపారుదల శాఖ అధికారులు కన్నెత్తి చూడటం లేదు. 60.32 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో ఉండాల్సిన ఈ చెరువు ఎఫ్‌టీఎల్‌ను కూడా గుర్తించలేదు. తమ కళ్లెదుటే అక్కడ దర్జాగా వెంచర్ వెలుస్తున్నా స్పందించిన దాఖలాల్లేవు. ఇంతకీ ఇక్కడ వెంచర్‌ను ముందుగా చేసిందెవరంటే.. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి › 10వ పేజీలో

# మట్టిని కొట్టి.. సౌధాలు కట్టి!

- పొంగులేటి గుట్టు విప్పిన గూగులమ్మ
- 2011తో పోలిస్తే స్పష్టంగా కనిపిస్తున్న ఉల్లంఘనలు
- కేవీపీ ఫాంహౌస్‌లోనూ విస్తృతంగా నిర్మాణాలు
- టిప్పర్లతో భారీ ఎత్తున మట్టి నింపి ఆక్రమణలు

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, ఆగస్టు 30 (నమస్తే తెలంగాణ): 2011-2024 గూగుల్ మ్యాప్‌లను పోలిస్తే భారీ నిర్మాణాలు పెరగడం ఒకవంతైతే.. హిమాయత్‌సాగర్ జలాశయం ఎఫ్‌టీఎల్ కుచించుకుపోయినట్టుగా స్పష్టమవుతున్నది. అంటే ఒక్కోచోట వందలాది టిప్పర్లతో భారీ ఎత్తున సాగరంలో మట్టిని నింపి దాని గొంతు నులిమే ప్రయత్నం చేశారనేది అర్థమవుతున్నది. కానీ, ఇప్పుడు నీటి నిల్వ › 10వ పేజీలో

# నన్ను మన్నించండి



### సుప్రీంకోర్టును బేషరతుగా క్షమాపణ కోరిన సీఎం

### ధర్మాసనం చీవాట్లతో దిగివచ్చిన రేవంత్‌రెడ్డి

### తన మాటలను మీడియా వక్రీకరించిందని వ్యాఖ్య

హైదరాబాద్, ఆగస్టు 30 (నమస్తే తెలంగాణ): ఎమ్మెల్సీ కవిత బెయిల్‌పై అడ్డగోలు వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి.. సుప్రీంకోర్టు ధర్మాసనం దెబ్బకు దిగివచ్చారు. మేం రాజకీయ నాయకులను సంప్రదించి ఆదేశాలు ఇస్తామా?. ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తికి బాధ్యత లేకుంటే ఎలా? అంటూ గురువారం ధర్మాసనం చీవాట్లు పెట్టడంతో సీఎం నాలుక కరుచుకున్నారు. సుప్రీంకోర్టుకు క్షమాపణలు చెప్తూ శుక్రవారం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అయితే.. నేరుగా తప్పు › 11వ పేజీలో

## కాబోయే సీఎం ఉత్తమ్‌కుమార్!

నా నాలుకపై మచ్చలున్నయ్.. › 11

నేను చెప్పానంటే అయితీరుతది

కోమటిరెడ్డి రాజగోపాల్ వ్యాఖ్యలు

## ప్రమోషన్‌కు నేను రెడీ

ముఖ్యమంత్రి కావాలనే కోరిక లేకపోవడానికి నేనేమీ సన్యాసిని కాను › 7

కర్ణాటక హోంమంత్రి పరమేశ్వర వ్యాఖ్యలు

## నా ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్ర

ఎమ్మెల్యేలకు 100 కోట్ల ఆఫర్: సీఎం సిద్ధూ